# ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించాలి



ఎల్లారెడ్డిపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి గౌతం సింగ్



హోన్నాజిపేట్‌లో సీనియర్ సిటిజన్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న గౌతంసింగ్

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు గౌతంసింగ్
- ఎల్లారెడ్డిపల్లి, హోన్నాజిపేట్‌లో పోలింగ్ కేంద్రాల పరిశీలన

నిజామాబాద్ స్పోర్ట్స్/ ఇందల్వాయి/నవంబర్ 23 : ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎన్నికల సాధారణ పరిశీలకుడు గౌతంసింగ్ హెచ్చరించారు. ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లిలోని పోలింగ్ కేంద్రాలను ఆయన గురువారం పరిశీలించారు. ఓటింగ్ నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కనీస సదుపాయాలైన టాయిలెట్స్, నీటివసతి, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్లకు స్లిప్పులు పూర్తిస్థాయిలో పంపిణీ చేశామని స్థానిక అధికారులు అబ్జర్వర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకట్‌రావు తదితరులు ఉన్నారు.

**సీనియర్ సిటిజన్ ఓటింగ్ ప్రక్రియ పరిశీలన**

ధర్పల్లి, నవంబర్ 23 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 30న నిర్వహించనున్న నేపథ్యంలో ఓటు వేయలేని స్థితిలో ఉన్న సీనియర్ సిటిజన్, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. ఎన్నికల కమిషన్ గురు, శుక్రవారాల్లో ఈ అవకాశం కల్పించగా.. ఎన్నికల సాధారణ పరిశీలకుడు గౌతంసింగ్ మండలంలోని హోన్నాజీపేట్‌లో పోలింగ్‌స్టేషన్లను గురువారం పరిశీలించారు. అనంతరం పీడబ్ల్యూవో ఓటింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వాహకులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ మాలతి, గిర్దావర్ రవి, ఎన్నికల అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కవిత కారు తనిఖీ



ఎమ్మెల్సీ కవిత కారును తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది

ఖలీల్‌వాడి, నవంబర్ 23 : ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆర్మూర్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కారును ముబారక్‌నగర్ వద్ద ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. ఎమ్మెల్సీ కవిత కారులో నుంచి దిగి తనిఖీలకు సహకరించారు. తనిఖీలకు సహకరించినందుకు ఎమ్మెల్సీ కవితకు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## 27న లక్ష దీపోత్సవం

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 23 : కార్తీకపౌర్ణమి, సోమవారం సందర్భంగా గంగస్థాన్ ఫేజ్ –2 ఉత్తర తిరుపతి క్షేత్రంలో ఈనెల 27వ తేదీన లక్ష దీపోత్సవం, శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఉత్తర తిరుపతి క్షేత్రం ట్రస్టీ సంపత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి దత్త విజయానంద తీర్థస్వామి హాజరవుతారని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించాలని కోరారు.

## 26న బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 23 : నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఉన్న టీటీడీ కల్యాణ మండపం–2లో ఈనెల 26వ తేదీన సాయంత్రం 6 గంటలకు బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్‌దేశ్‌ముఖ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా, ఎమ్మెల్సీ కవిత హాజరవుతారని పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనంతోపాటు లలిత, విష్ణు సహస్రనామ పారాయణం, కార్తీక దీపారాధన తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. బ్రాహ్మణ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బిగాల సమక్షంలో భారీగా చేరికలు

ఖలీల్‌వాడి, నవంబర్ 23 : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గురువారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో 48వ డివిజన్ నాయకులు మాదాసు ఆనంద్, కజ్జపు నరేందర్ గుప్తా, బీజేపీ నాయకులు, కుమ్మరి శాలివాహన సంఘు సభ్యులు సుమారు వంద మంది, ఎన్ఆర్ఐ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు మజార్, కార్యకర్తలు ఉన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, సిర్ప రాజు, బబ్లూఖాన్, మాదాని శ్రీధర్, ఆర్ఎల్.నర్సింహ, అనిల్‌యాదవ్, కరిపె రాజు పాల్గొన్నారు.



ఎన్ఆర్ఐ కాలనీకి చెందిన నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

## దేశ భవిష్యత్తును మార్చేది ఓటు

**సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్**




అవగాహన కల్పిస్తున్న అధికారి ధర్మానాయక్

ఆర్మూర్‌టౌన్,నవంబర్23: ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని, దేశ భవిష్యత్తు మార్చే సత్తా ఓటుకు ఉన్నదని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మానాయక్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటర్లకు గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు వేసే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అర్హులందరూ ఓటుహక్కును వినియోగించుకొని, సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. విద్యార్థులు వ్యాసరచన, రంగోలీ పోటలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి సురేశ్, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్‌బీ, ప్రిన్సిపాల్ వెంకటస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుడి మృతిపై విచారణ



బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలను సేకరిస్తున్న ఆర్మూర్ సివిల్ కోర్టు జడ్జి నసీమ్ సుల్తానా

బాల్కొండ, నవంబర్ 23 : మండలంలోని ఇత్వార్‌పేట్ గ్రామంలో ఇటుక బట్టీలో కూలీగా పనిచేస్తున్న నరేశ్–పద్మ దంపతుల కుమారుడు చందు (5) రెండురోజుల క్రితం మృతిచెందాడు. ఆకలి, అనారోగ్యంతో చనిపోయినట్లు పత్రికల్లో రాగా.. జిల్లా జడ్జి ఈ కేసును సుమోటోగా స్వీకరించారు. ఈ మేరకు ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి, అసిస్టెంట్ సెషన్ జడ్జి నసీమ్ సుల్తానా ఇటుక బట్టీని గురువారం సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటుక బట్టీ యజమాని లైసెన్స్, మైనింగ్, కూలీలకు జీతాలు వంటి విషయాలపై అవగాహన కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు, లేబర్‌శాఖల సరైన పర్యవేక్షణ ఉంటే ఇలాంటి అమానుష ఘటన జరిగేది కాదన్నారు.

## సాయిమందిరాల్లో దీపారాధనలు

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 23 : కార్తీక శుద్ధ ఏకాదశి, గురువారం సందర్భంగా నగరంలోని పలు సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, దీపారాధనలు చేశారు. రైల్వేకమాన్ తేనెసాయి మందిరం, ముబారక్‌నగర్, హమాల్‌వాడీలోని సాయి ఆలయాల్లో పూజలు చేశారు. గురువారం ఏకాదశి తిథితో రావడం విశేషమని సాయి సంతోషీమాత ఆలయ అర్చకుడు కృష్ణమాచార్యులు తెలిపారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I NAKKA SHAVITRI W/O NAKKA RAJESHWAR,H.NO:2-56/1,MOTHE VELPUR (M) NIZAMABAD (Dist), CHANGED MY NAME AS **NAKKA SAVITHRI**
NTZ-318679

CHANGE OF NAME
★I BEMANI DAYANAND S/O BEMANI BALRAJU,H.NO:5-86,UPPALWAI,(M)RAMAREDDY,KAMAREDDY (D),Changed My Surname/ Name As **BEEMANI DAYANAND S/O BEEMANI BALRAJ.**
NTZ-318680

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

CHANGE OF NAME
★I, YOUSUF KHAN, S/o. Mohammed Rahman Khan, R/o: 39-99, Sanjay Gandhi Nagar, Guburu Gutta, Quthbullapur (M), Medchal-Malkajgiri Dist., Hyd., T.S. has Changed My Name as MOHAMMED YOUSUF KHAN.
NT-314974

CHANGE OF NAME
★I, RAHMAN KHAN, R/o: 39-99, Sanjay Gandhi Nagar, Guburu Gutta, Quthbullapur (M), Medchal-Malkajgiri Dist., Hyd., T.S. has Changed My Name as MOHAMMED RAHMAN KHAN.
NT-314974

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.